క్లుప్తంగా

అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని జలాల్‌పురంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈఓ ప్రభాకర్ మంగళవారం తెలిపారు. కనీసం 7వ తరగతి పాసై 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కల్గిన మహిళలు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీలోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఓపెన్‌స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్‌లో చేరేందుకు విద్యార్థుల నుంచి అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు పాఠశాల కోఆర్డినేటర్ రాజారెడ్డి మంగళవారం తెలిపారు. గతంలో చదివిన రికార్డు షీట్, టీసీ, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఫొటో జతపర్చి పాఠశాలలో సంప్రదించాలని సూచించారు. జూలై 17న తుది గడువు ఉందని, వివరాలకు 83419 60246 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

తుర్కపల్లి: హకీంపేటలోని క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాల కోసం ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు మండల విద్యాధికారి మాలతి తెలిపారు. 19న తుర్కపల్లి మండలంలోని మోడల్ స్కూల్, 25న భువనగిరిలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల (బైపాస్ రోడ్డు)లో ఎంపిక పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

గుండాల : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌ఓ విజయలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ అప్‌గ్రేడ్ పొందిన నేపథ్యంలో అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ పోస్టు కోసం గెస్ట్ లెక్చరర్ ఉద్యోగానికి మహిళా అభ్యర్థులు కేజీబీవీలో 19వ తేదీ నాటికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు అగ్రికల్చర్ కోర్సు, ఎంఎస్సీ అగ్రికల్చర్, ఎంఎస్సీ ఆగ్రోనమి కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు.

రుణాలు మాఫీ చేయాలి

చౌటుప్పల్ : చేనేత సహకార సంఘాల రుణాలను మాఫీ చేయాలని కోరుతూ డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో మొత్తం రూ.30కోట్ల బకాయిలు ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.12కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకుగాను తక్షణమే రుణాలను మాఫీ చేస్తూ నిధులు విడుదల చేయాలని సీఎంను కోరారు.

దివ్యాంగులకు ఉజ్వల భవిష్యత్

రాజాపేట: ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ ద్వారా దివ్యాంగులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ జిల్లా కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి, మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ డే, బాలిక విద్య - కార్యక్రమాన్ని రాజాపేట మండలంలోని కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాధారణ పిల్లలతో పాటు వైవిధ్య సామర్థ్యాలున్న దివ్యాంగులను ఒకే పాఠశాలలో చేర్పించి సమాజంలో సమగ్రంగా ఏకీభవించేలా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటిరెడ్డి, నర్సింహులు, శివరాజు పాల్గొన్నారు.

ఒక్కరోజే 12 మంది విద్యార్థుల చేరిక

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని కొరటికల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఒక్క రోజే 12 మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్ పొందారు. కొరటికల్, పోతిరెడ్డిపల్లి గ్రామాల నుంచి విద్యార్థులు చేరారు. ప్రధానోపాధ్యాయుడు వెంకన్న మాట్లాడుతూ.. బడి బాట సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలపై కల్పించిన అవగాహన కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్తులు గాడిపెల్లి ఉదయ కుమార్, కోల సోమేష్, నరుకుడుబిందెల శ్రీహరి, వెలిమినేటి పురుషోత్తం, కోల రవి, ఎల్లబోయిన శ్రీశైలం, పాల్గొన్నారు.

దోపిడీని అరికట్టాలి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండలంలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు తగ్గించాలని, గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ శరత్ యామినికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ విద్యా సంస్థలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు దాదాపు రూ.20వేల ఫీజులు తీసుకోవడం దారుణమన్నారు. విద్యా సంస్థల్లో పాఠ్య పుస్తకాలు విక్రయించకూడదని నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్ తదితరులున్నారు.

చురుగ్గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- సాకారమవుతున్న పేదల ఇంటి కల
- మూడు ఇళ్లకు స్లాబ్ వేయగా వివిధ దశల్లో కొనసాగుతున్న 11 ఇళ్ల నిర్మాణం
- లబ్ధిదారులకు ఖాతాల్లో జమ అవుతున్న బిల్లులు



బూర్జుబావి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు

గుండాల : పేదల ఇంటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గుండాల మండలంలోని బూర్జుబావి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని 26 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. జనవరి 26న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో 16 మంది ఇళ్లకు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. అందులో మూడు ఇళ్లకు స్లాబ్ వేయగా 11 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. స్లాబ్ వేసిన లబ్ధిదారులకు ఒక్కో ఇంటికి రూ.4 లక్షలు ఖాతాల్లో జమ అయినట్లు లబ్ధిదారులు పేర్కొంటున్నారు. రూఫ్ లెవల్ నిర్మించిన వారికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున ఖాతాలో జమ చేయగా బేస్మెంట్ వరకు నిర్మించిన మరో ఏడుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున జమ అయినట్లు తెలిపారు.

రూఫ్ లెవల్ వరకు పూర్తయింది



నా ఇంటి నిర్మాణం రూఫ్ లెవల్ వరకు పూర్తయింది. ప్రభుత్వం రూ.2 లక్షలను ఖాతాలో జమ చేసింది. ఇంటి కల నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు

– వల్లాల బుచ్చమ్మ, బూర్జుబావి

బేస్మెంట్ వరకు బిల్లు వచ్చింది



గ్రామంలో ఇంటిని బేస్మెంట్ వేసి గోడల వరకు కట్టాం. ఇప్పటి వరకు బేస్‌మెంట్ వరకు బిల్లు రూ.లక్ష వచ్చింది. గోడలు పూర్తయితే మరో రూ.1 లక్ష వస్తాయని చెప్పారు.

– రేసు కొమురయ్య, బూర్జుబావి

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి



మాట్లాడుతున్న గోదా శ్రీరాములు

తుర్కపల్లి: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పార్టీ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా చిలువేరు దుర్గయ్య, సహాయ కార్యదర్శిగా గుంటిపల్లి సత్తయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శులు, దామోదర్ రెడ్డి, బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి సంజమ్మ, నాగపూరి నరసింహ, భగవంతు, పకీరా నాయక్, రజిత పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్ల పనుల్లో నాణ్యత లోపం కనిపిస్తే సహించేది లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న 57 నూతన బీటీ రోడ్లు కచ్చితంగా 5.5 మీటర్ల వెడల్పుతో నిర్మించాలని సూచించారు. పనులు జరిగే సమయంలో అధికారులు అక్కడే ఉండి నిబంధనల ప్రకారం చేయించాలన్నారు. పలు ప్రధాన గ్రామాల రోడ్లు ఎంతవరకు చేపట్టారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, డీఈ నాగేశ్వరరావు, ఏఈ సతీష్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణగిరిలో నిత్యకల్యాణ మహోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి: పట్టణ శివారులోని స్వర్ణగిరి క్షేత్రంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం స్వామి నిత్యకల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్రనామార్చన, సుమారు 3 వేల మంది భక్తులకు అన్నప్రసాదం అందించారు. సాయంత్రం తిరువీధి ఉత్సవ సేవ, కర్పూర మంగళహారతులు సమర్పించారు.

మాదిగలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న మహేందర్

యాదగిరిగుట్ట: తరతరాలుగా వివక్షకు గురైన మాదిగలు ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలను పొందుతున్నారని, ఇకపై సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడంతో విద్యా, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోయారన్నారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించాలన్నారు. సమావేశంలో జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, మండల ఇన్‌చార్జ్ బూడిద జాని, మండల అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, నియోజకవర్గ నాయకులు జెల్లిపోతుల కరుణాకర్, వద్దిగళ్ల రాజు, సుంచు బాబు, సుంచు సిద్ధు, జంగ మచ్చేందర్, బూడిద సాయి తేజ తదితరులున్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

భూదాన్‌పోచంపల్లి: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు సందెన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాంకుంట్ల బస్వయ్య, పెద్దల శ్రీనివాస్, నాయకులు యాకరి నర్సింగ్‌రావు, శాపాక భిక్షపతి, సిర్పంగి వెంకటేశ్, కొమ్ము లక్ష్మణ్, కరగల్ల కుమార్, కుక్క కుమార్, బాలనర్సింహ, ఎడ్ల లింగస్వామి, చెరుకు నరేశ్, పోతగల్ల శ్రీనివాస్, యాదగిరి, మహేశ్, నర్సింహ, మీసాల నర్సింహ, బాలకృష్ణ పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

- ఆర్డీఓ కృష్ణారెడ్డి



మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

భువనగిరి: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం భువనగిరి మండలంలోని బండసోమారం, హుస్నాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ అంజిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలి

బొమ్మలరామారం: భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు, బియ్యం పంపిణీ, జాతీయ సాంఘిక భద్రత పథకాలపై నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని రెవెన్యూ సదస్సుల్లో మంగళవారం నాటికి 451 దరఖాస్తులు, జాతీయ సాంఘిక భద్రత పథకానికి 30 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు వివరించారు. సమావేశంలో ఎంఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, ఏఆర్‌ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి, రాంలింగంపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 161 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఆర్‌ఐలు గుత్తా వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

అనుమతులు లేని పాఠశాలలపై అధికారుల నిర్లక్ష్యం

భువనగిరి: అనుమతులు లేని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. గుర్తింపు లేని లేని పాఠశాలలను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, జిల్లా సహాయ కార్యదర్శి తెగుళ్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు నేహల్ బుగ్గ ఉదయ్, భవాని, శంకర్, ఉదయ్, హిందు, రాణి, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

- బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి



రామన్నపేటలో వికసిత్ భారత్ సంకల్ప సభలో మాట్లాడుతున్న నాగం వర్షిత్‌రెడ్డి

రామన్నపేట: గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రామన్నపేట మండలకేంద్రంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం పార్టీశ్రేణులు కష్టపడి పని చేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగులయ్య, నాయకులు వనం అంజయ్య, తాటిపాముల శివకృష్ణ, దోగిపర్తి సుభాష్, మదూరి ప్రభాకర్‌రావు, కట్ట యాదయ్య, అక్కెనపల్లి సైదులు, మన్నెం పద్మారెడ్డి, రాపోలు స్వామి, జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్ పాల్గొన్నారు.

మోదీ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి

వలిగొండ : ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. బీజేపీ వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమంలో భాగంగా మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ గ్రామాల్లోని యువకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, సీఎస్ రెడ్డి, ఏల చంద్రశేఖర్, కొప్పుల యాది రెడ్డి, రాచకొండ కృష్ణ, లోడే లింగస్వామి, బందారపు రాములు, కందుల తానేష, మందుల లక్ష్మి, బొడిగె ఆనంద్, బచ్చు శ్రీనివాస్, మైసోల్ల మచ్చగిరి, రేగూరి అమరేందర్, మందడి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

జూలూరులో వికసిత్ భారత్

భూదాన్‌పోచంపల్లి: ప్రధాని మోదీ పాలన 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని జూలూరు గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ పాలనలో చేపట్టిన అనేక సంస్కరణలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా ఇన్‌చార్జ్ రాంచందర్ వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు పల్లెకాడి బస్వయ్య, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, గోదాసు లింగస్వామి, సిలివేరు సాయిలు, దొంతలమోని భగవాన్, పెరుమాళ్ల రవి, మక్తాల వెంకటస్వామి పాల్గొన్నారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

వలిగొండ : మండలకేంద్రంలో ఈనెల 21న నిర్వహించనున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి కోరారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో సదస్సు వాల్‌పోస్టర్ ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వేముల మహేందర్ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట: మండల కేంద్రానికి చెందిన మోటె రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి మంగళవారం స్థానిక సంరక్షణ యూత్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మోటె గణేష్, ఈతాపుల రాజు, మిర్యాల మల్లేశం, మోటె రమేష్, మహేష్, బండ గణేష్ పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ.. ఇద్దరికి గాయాలు

ఆలేరురూరల్: ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరికి గాయాలయ్యాయి. మంగళవారం ఆలేరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లగూడెం గ్రామానికి చెందిన కెతావత్ శ్రీనివాస్ ఆలేరులో కిరాణా సామాను తీసుకుని తన ఇంటికి వెళ్తున్నాడు. మార్గమధ్యంలో ఇద్దరు వ్యక్తులు ఇస్లావత్ చందు నాయక్, రామావత్ యువ నాయక్‌లు పాత కక్షల నేపథ్యంలో శ్రీనివాస్‌ను ఆపి గొడవ పడ్డారు. అతడిపై దాడిచేశారు. విషయం తెలుసుకున్న అతడి తమ్ముడు నరేష్, కుమారుడు రాజేశ్ అక్కడకు చేరుకున్నారు. ఈక్రమంలో నరేష్‌ను ఇద్దరు వ్యక్తులు కత్తెరతో పొడిచారు. ఈ ఘటనలో శ్రీనివాస్ కుమారుడు కూడా గాయపడ్డాడు. శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించామని, వారి వద్ద ఉన్న కత్తెరను స్వాధీనం చేసుకున్నామని సీఐ కొండల్‌రావు తెలిపారు.

ఉపాధ్యాయుల బడి బాట

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి మాట్లాడుతూ.. సాధారణ పిల్లలతో పాటు వైవిధ్య సామర్థ్యాలు గల దివ్యాంగులకు ప్రత్యేక బోధన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామ్‌దయాకర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాదవుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

భువనగిరి, భువనగిరిటౌన్ : హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఈ నెల 30న జరిగే యాదవుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ఓయూ జేఏసీ నేత, బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలో నిర్వహించిన యాదవుల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల్లో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు మంత్రి పదవులు, నామినేటెడ్ పదవులు కేటాయించకపోవడం అవమానకరమన్నారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన యాదవులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో యాదవ సంఘం నాయకులు గుండెబోయిన అయోధ్య యాదవ్, సూర్యనారాయణ, సురేష్, రమేష్, మర్రి పాండు, శ్రీశైలం, నరాల రాజు, ఉడుత ఆంజనేయులు, సిద్ధులు, రాసాల లింగస్వామి, శ్రీరాం శరత్, రామకృష్ణ, నరేష్ పాల్గొన్నారు.

వైద్య కళాశాల నిర్మాణంపై స్పష్టత ఇవ్వండి



మాట్లాడుతున్న పాపట్ల నరహరి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండలంలో మెడికల్ కళాశాల ఎక్కడ నిర్మాణం చేస్తారో కాంగ్రెస్ నాయకులు స్పష్టత ఇవ్వాలని బీఆర్‌ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కనీసం పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. సమావేశంలో నాయకులు పాండవుల భాస్కర్‌గౌడ్, వాసం రమేష్, ఆరె శ్రీధర్, గుండ్లపల్లి వెంకటేష్‌గౌడ్, శారాజీ రాజేష్, భక్త కన్నప్ప, సదానందం తదితరులున్నారు.

అంగన్‌వాడీల్లో అక్షరాభ్యాసం

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అలాగే 3 నుంచి 6 సంవత్సరాల పిల్లల నుంచి అడ్మిషన్లు స్వీకరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభ, మంజుల, ఆశాలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

బీబీనగర్: తల్లిదండ్రులు తమ పిల్లలను ముందుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ డీడబ్ల్యూఓ నర్సింహారావు అన్నారు. మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అమ్మమాట- అంగన్‌వాడీ బాటలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీడీపీఓ శైలజ, సూపర్ వైజర్ కరుణ, టీచర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆట, పాటలతో అంగన్‌వాడీ విద్య

మోత్కూరు : అంగన్‌వాడీల్లో చిన్నారులకు ఆట, పాటలతో విద్య అందుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అమ్మ మాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ విజయ, సునీత పాల్గొన్నారు.

అంగన్‌వాడీ బడి బాట

మోటకొండూర్: మండలంలోని వర్టూర్ గ్రామంలో మంగళవారం అమ్మ మాట - అంగన్‌వాడీ బడి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సీడీపీఓ రేఖల స్వరాజ్యం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, టీచర్లు సుజాత, పద్మ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పరిశీలన

మోత్కూరు : మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను మంగళవారం పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఈఈ మంగూలాల్, క్వాలిటీ కంట్రోల్ ఏఈ శ్రీకాంతరావు పరిశీలించారు. నాసిరకంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులపై నాణ్యతకు తిలోదకాలు అనే శీర్షికన ఏప్రిల్ 2వ తేదీన కథనం ప్రచురితమైంది. ఇటీవల బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్యతో పాటు స్థానిక నాయకులు రోడ్లను పరిశీలించారు. స్పందించిన ఇంజనీరింగ్ అధికారులు దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాలలో వేసిన సీసీ రోడ్లను సందర్శించి, కొలతలు తీసుకొని కోర్ కటింగ్ సేకరించారు. ఎయిర్ క్రాక్స్, వాటర్ క్యూరింగ్ సక్రమంగా లేదని, సైడ్ బర్మ్‌లు పోయలేదని క్వాలిటీ కంట్రోల్ ఏఈ శ్రీకాంతరావు తెలిపారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. వారి వెంట స్థానిక ఏఈ మల్లేషం, ఫిర్యాదుదారులు బీజేపీ మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్, గుంటి సతీష్ తదితరులున్నారు.



సీసీ రోడ్డును పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

పనుల్లో నాణ్యత పాటించాలి

రామన్నపేట: సీసీ, బీటీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఎస్‌ఈ సిరిగిరెడ్డి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం-కొత్తగూడెం గ్రామాల మధ్య రూ.కోటితో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఆయనవెంట డీఈ శ్రీనివాస్ ఏఈ గాలయ్య, కాంట్రాక్టర్ మేడిశెట్టి శ్రవన్‌కుమార్, నాయకులు శంబాల వెంకటేశం, బత్తుల మల్లేశం, నవీన్‌కుమార్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

➡ కాంగ్రెస్ నాయకులు సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ నాయకులు సంస్కారం లేకుండా ప్రతిపక్షాలపై విరుచుకుపడుతున్నారని, ఇది మంచి పరిణామం కాదని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బోడ బుచ్చిబాబు ఆరోపించారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంస్కారం నేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లేదంటే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు వాల్మీకి అజయ్, ప్రధాన కార్యదర్శి సూధగాని శివ, శివరాత్రి వంశీ, బూడిద నవీన్, వంగ శ్రీకాంత్, వినోద్, చందు, విజయ్, మధు తదితరులున్నారు.

➡ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

వలిగొండ : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్ అన్నారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాశం సత్తి రెడ్డి, కంకల కిష్టయ్య, మామిడి నరేందర్ రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

➡ ట్రేడ్ లైసెన్స్‌పై స్పెషల్ డ్రైవ్

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 16వ రోజు మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో మంగళవారం వృత్తి వ్యాపారుల లైసెన్సులకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రేడ్ లైసెన్స్ జారీ, రెన్యువల్ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, అధికారులు పాల్గొన్నారు.

➡ తడి, పొడి చెత్తపై అవగాహన

మోత్కూరు : వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీలోని 8వ వార్డులో తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇంజనీర్ శ్రవణ్‌కుమార్, శానిటేషన్ సూపర్‌వైజర్ వీరస్వామి, రిసోర్స్ పర్సన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

➡ పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ స్వప్న పర్యవేక్షణలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు, బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేశారు. యోగా, బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

➡ గొల్ల కురుమలకు ప్రత్యేక రుణాలివ్వాలి

రామన్నపేట: గొల్ల కురుమలు ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక రుణాలు ఇవ్వాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, ప్రధానకార్యదర్శి మద్దెపురం రాజు కోరారు. మంగళవారం రామన్నపేటలో నిర్వహించిన గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి నాగేష్, నాయకులు పాల్గొన్నారు.

➡ అర్చకుల కమిటీ ఎన్నిక

గుండాల : గుండాల మండల ధూప, దీప, నైవేద్య అర్చకుల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొల్లవజ్జుల శ్రీనివాస్ శర్మ, అధ్యక్షుడిగా పి.వేణుగోపాలాచార్యులు, ఉపాధ్యక్షులుగా కాటూరి శ్రీధరాచార్యులు, కె.వెంకటరాఘవన్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల రమేష్ శర్మ, కోశాధికారిగా వి.కృష్ణమోహన్, గౌరవ సలహాదారులుగా ప్రదీప్ శర్మ, కార్యదర్శులుగా లింగమూర్తి, తరాబోజు వెంకటేశ్వరాచారి, కార్యవర్గ సభ్యులుగా నర్సింహాచారి, రాములు చారి, లక్ష్మీనారాయణ శర్మ, కోటిలింగం, వేణు, సాయిశర్మ, శేఖర్ తదితరులను ఎన్నుకున్నారు.

➡ సీపీఐ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంలో మంగళవారం సీపీఐ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బక భాస్కర్, చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, కొండూరి వెంకటేష్, మంచాల జంగయ్య పాల్గొన్నారు.